కోరుట్ల: పట్టణంలో తెలంగాణ తల్లి చిత్రపటానికి పాలాభిషేకం చేస్తున్న బీఆర్ఎస్ శ్రేణులు

సారంగాపూర్: బీర్‌పూర్‌లో..

సారంగాపూర్: రేచపల్లిలోని తెలంగాణ తల్లి విగ్రహం వద్ద నినదిస్తున్న నాయకులు

తెలంగాణ తల్లి విగ్రహ మార్పుపై పెల్లుబికిన నిరసన

- జిల్లా వ్యాప్తంగా విగ్రహాలకు బీఆర్ఎస్ శ్రేణుల ఆధ్వర్యంలో క్షీరాభిషేకం

మెట్‌పల్లి: పట్టణంలో తెలంగాణ తల్లి విగ్రహానికి పాలాభిషేకం చేస్తున్న బీఆర్ఎస్ శ్రేణులు

మెట్‌పల్లి/సారంగాపూర్/కోరుట్ల/పెగడపల్లి/మల్లాపూర్/ మెట్‌పల్లి రూరల్, డిసెంబర్ 10: తెలంగాణ తల్లి రూపు రేఖలను మార్చిన కాంగ్రెస్ ప్రభుత్వ తీరును నిరసిస్తూ మంగళవారం బీఆర్ఎస్ శ్రేణులు నిరసనకు దిగాయి. జిల్లా వ్యాప్తంగా పూర్వ తెలంగాణ తల్లి చిత్రపటాలు, విగ్రహాలకు క్షీరాభిషేకం చేసి, కాంగ్రెస్ ప్రభుత్వ నిర్ణయాన్ని నిరసించారు. కాగా, మెట్‌పల్లి పట్టణంలోని తెలంగాణ తల్లి విగ్రహానికి బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు కల్వకుంట్ల విద్యాసాగర్‌రావు, ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ ఆదేశాలతో బీఆర్ఎస్ శ్రేణులు పాలాభిషేకం చేశారు. అనంతరం నాయకులు మాట్లాడుతూ, ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తెలంగాణ తల్లిని అవమానించారని, కాంగ్రెస్ పార్టీ గుర్తును ప్రచారం చేసుకునేందుకే కొత్తగా తెలంగాణ తల్లి పేరిట మరో రూపంతో కూడిన విగ్రహాన్ని ఆవిష్కరించారని విమర్శించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పట్టణాధ్యక్షుడు బోయినపల్లి చంద్రశేఖర్‌రావు, కౌన్సిలర్లు బంగారుకాళ్ల కిశోర్, లంక గంగాధర్, నాయకులు జక్కని బాబు, తేజ, ఒజ్జెల శ్రీనివాస్, గజం రవికాంత్, జియా, తదితరులు పాల్గొన్నారు. సారంగాపూర్ మండలం రేచపల్లి, కోనాపూర్, బీర్‌పూర్‌లోని తెలంగాణ తల్లి విగ్రహాలకు మాజీ జడ్పీటీసీ కొల్ముల రమణ, తెలంగాణ ఉద్యమకారులు, బీఆర్ఎస్ నాయకులు పూలమాలలు వేసి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, కుట్రపూరితంగానే తెలంగాణ తల్లి చేతిలోని బతుకమ్మను తొలగించారని విమర్శించారు. ఈ కార్యక్రమాల్లో బీఆర్ఎస్ నాయకులు తేలు రాజు, నేరెళ్ల సుమన్ గౌడ్, అనంతుల గంగారెడ్డి, కిషన్, మాజీ ప్రజాప్రతినిధులు ఒడ్నాల లావణ్య-జగన్, అజ్మీర శ్రీలత-శ్రీనివాస్, బైరి మల్లేశ్ యాదవ్, కొండ శ్రీలత-ప్రభాకర్, సింగిల్ విండో మాజీ చైర్మన్లు మెరుగు రాజేశం, సాగి సత్యం రావు, ఉద్యమ నాయకులు ఎండబెట్ల ప్రసాద్, కొండ ప్రభాకర్, సాతల్ల రమేశ్, సుంకం రమేశ్, ఏరుకొండ రాజు, జగన్, భుక్యా శ్రీనివాస్, శేఖర్, దీటి మల్లయ్య, రాజు, అత్తినేని నరేశ్, అరవింద్, లింగారెడ్డి, రవి, అలీమ్, శేఖర్, ప్రభాకర్, రమేశ్, ఫకృద్దీన్, రవీందర్, గడ్డమీది రాంచంద్రం, అక్కినపల్లి శ్రీనివాస్, వొల్లాల శేఖర్, కృష్ణమూర్తి, ఎనుగంటి జితేందర్, నరేందర్, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు. కోరుట్ల పట్టణంలోని అంబేద్కర్ చౌక్ వద్ద తెలంగాణ తల్లి చిత్రపటం ఉన్న ఫ్లెక్సీకి బీఆర్ఎస్ శ్రేణులు పాలాభిషేకం చేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ, తెలంగాణ తల్లి విగ్రహాన్ని మార్చడమంటే తెలంగాణ చరిత్రను వక్రీకరించడమేనన్నారు. కేసీఆర్‌పై ద్వేషంతో తెలంగాణ అస్థిత్వాన్ని, పోరాట పటిమను నీరుగార్చే కుట్రలను అడ్డుకుంటామని హెచ్చరించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు చీటి వెంకట్రావు, మాజీ ఎంపీపీ తోట నారాయణ, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు దారిశెట్టి రాజేశ్, మైనార్టీ పట్టణాధ్యక్షుడు ఫహీమ్, నాయకులు మహ్మద్ సజ్జు, వనతడుపుల అంజయ్య, నత్తి రాజ్‌కుమార్, అన్వర్, బట్టు సునీల్, జాల వినోద్‌కుమార్, భూపెల్లి నగేశ్, భూమయ్య, రహీం పాషా, రమేశ్ తదితరులు పాల్గొన్నారు. పెగడపల్లిలోని నందీ చౌరస్తా వద్ద తెలంగాణ తల్లి విగ్రహానికి మండల బీఆర్ఎస్ నాయకులు పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా పార్టీ మండలాధ్యక్షుడు లోక మల్లారెడ్డి మాట్లాడుతూ, తెలంగాణ ప్రజల గుండెల్లో రూపుదిద్దుకున్న తెలంగాణ తల్లి విగ్రహాన్ని మార్చి, కాంగ్రెస్ ప్రభుత్వం మరో విగ్రహానికి రూపకల్పన చేసి, సచివాలయంలో ప్రతిష్ఠించడం సరికాదన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు వోరుగంటి రాజశేఖర్‌రావు, ఉప్పుగండ్ల నరేందర్‌రెడ్డి, కాశెట్టి సత్తయ్య, మాదారపు కరుణాకర్‌రావు, బొమ్మెన స్వామి, నగావత్ తిరుపతినాయక్, ఉప్పలంచ లక్ష్మణ్, బాల్సాని శ్రీనివాస్, రాచకొండ ఆనందం, సాయిని రవీందర్, పలుమారు విజయ్‌యాదవ్, మడిగెల తిరుపతి, నాగుల రాజశేఖర్, గురిజల శ్రీనివాస్, గడ్డం మల్లారెడ్డి, అశోక్ పాల్గొన్నారు. మల్యాలలోని తెలంగాణ తల్లి విగ్రహానికి బీఆర్ఎస్ మండల నాయకులు పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు జనగం శ్రీనివాస్, బద్ధం తిరుపతిరెడ్డి, గడ్డం రాజేశం, రౌతు రవివర్మ, జోగినిపల్లి శ్రీనివాస్‌గౌడ్, అమీర్, సామల్ల దేవరాజం, బొల్లారపు నరేశ్, పోచంపల్లి రాజమల్లయ్య, మల్లేశం గౌడ్, బెజ్జంకి దుర్గయ్య, తాటి పాముల రాజేందర్, గుండేటి సంతోష్, కాలికంటి స్వామి, మిట్టపల్లి దశరథం, అడువాల సురేశ్, పాలకుర్తి లక్ష్మణ్, మంద మహేశ్, అల్లూరి అనిల్‌రెడ్డి పాల్గొన్నారు. మల్లాపూర్‌లోని కొత్త బస్టాండ్ వద్ద తెలంగాణ తల్లి విగ్రహానికి బీఆర్ఎస్ నాయకులు పాలాభిషేకం చేశారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు తోట శ్రీనివాస్, మాజీ జడ్పీటీసీ సందిరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, నాయకులు ముద్దం శరత్‌గౌడ్, బండి లింగస్వామిగౌడ్, ఏనుగు రాంరెడ్డి, కోడూరి బిక్షపతి, పెద్దిరెడ్డి లక్ష్మణ్, కొప్పెల మహేశ్, బొక్కల నాగరాజు, చిట్టెడి రమేశ్‌రెడ్డి, కొంపల్లి రాజు, నల్ల రాజేశ్వర్, డబ్బా రమేశ్, శేఖర్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు. వెల్గటూర్, ఎండపల్లి మండలాల్లో తెలంగాణ తల్లి చిత్రపటాలకు బీఆర్ఎస్ శ్రేణులు పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండలాధ్యక్షులు రాంచందర్‌గౌడ్, సింహాచలం జగన్, ఏఎంసీ మాజీ చైర్మన్ పత్తిపాక వెంకటేశ్, మాజీ సర్పంచులు అనుమాల తిరుపతి, బిడారి తిరుపతి, ద్యావనపల్లి ఎల్లయ్య, బాలసాని రవి, నాయకులు జూపాక కుమార్, కునమల్ల లింగయ్య, పడిదం నారాయణ, కుమ్మరి వెంకటేశ్, కొత్త హరీశ్, తిరుపతి, పరందాములు, భాస్కర్, రంగు తిరుపతి, కొప్పుల సురేశ్, గుండ జగదీశ్వర్‌గౌడ్, రహీం, రమేశ్, బాలసాని సత్యం(బద్రి), రంగు భూమయ్య, శ్రీనివాస్, రాజమ్మ, రాజమణి, అనిఫ్, కోటయ్య పాల్గొన్నారు. మెట్‌పల్లి మండలం రాజేశ్వర్‌రావుపేట వద్ద తెలంగాణ తల్లి విగ్రహానికి బీఆర్ఎస్ నాయకులు పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ మారు సాయిరెడ్డి, బీఆర్ఎస్ నాయకులు ఎలాల దశరత్‌రెడ్డి, రాజరెడ్డి, భూమారెడ్డి, ప్రతాప్‌రెడ్డి, నోముల గంగాధర్, ఆరెళ్ల రాజాగౌడ్, జేడీ సుమన్, తదితరులు పాల్గొన్నారు.

మల్యాల: తెలంగాణ తల్లి విగ్రహానికి పాలాభిషేకం చేస్తున్న బీఆర్ఎస్ శ్రేణులు

పెగడపల్లి: తెలంగాణ తల్లి విగ్రహానికి పాలాభిషేకం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

మల్లాపూర్: మండల కేంద్రంలో...

మెట్‌పల్లి రూరల్: మెట్‌పల్లి మండలం రాజేశ్వర్‌రావుపేట వద్ద..

PUBLIC NOTICE

All the general public hereby informed that **Sri.Velmala Raja Reddy S/o. Ganga Reddy, Occ: Agriculture, R/o. Mallapur Village & Mandal, Dist. Jagtial** intended to deposit his title deeds of the over the property of the open place in Sy.No.669, admeasuring 104 Sq. yards situated at Metpally, under the limits of Municipality Metpally, Dist. Karimnagar, Telangana State which is bounded by East: 18' wide road, West: Open place of vendee, North: Open place of Chandmiyya, South: Open Place of Mohammed Hameed At present **Sri. Velmala Raja Reddy S/o. Ganga Reddy** is intended to create **EQUITABLE MORTGAGE** in favour of M/s.Shriram Finance Ltd., Branch: Khanapur for the purpose of Small & Medium Enterprises loan.

As such if any person or persons have any interest or any other right or title over the said property can furnish their objections if any, for the said creation or mortgage, and if they have any claims with regard to title and have any documents related to the said property also can file and furnish the same at my office within a week days time from the publication of this notice. if any objections pertains to the said property raised after the said stipulated time, shall not be entertained and considered. Hence this notice.

Sd/- J.KRISHNA MOHAN RAO, Advocate
Shastrinagar, Nirmal, Cell: 99592 98938

నమస్తే తెలంగాణ CLASSIFIED

WANTED

jobs Apply Now!

★ త్రినేత్ర హోంకేర్ హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను, చంటిపిల్లలను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం కలదు. జీతం: 18K. 8520980099 / 8520874499.

NT-338976-All

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధము లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

Classified Ads

మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం.. మన నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం

4 లైన్ల ప్రకటన కేవలం 200/- మాత్రమే

ప్రతి ఎక్స్‌ట్రా లైన్‌కి 50/- మాత్రమే

3+1 స్కీం కలదు

ప్రకటనల విభాగం...

GST 5% వర్తించును

Cell: 9182 777 571
9182 777 189

దేవాదాయశాఖ పరిధిలోకి ఎల్లమ్మ ఆలయం

మెట్‌పల్లి రూరల్, డిసెంబర్ 10: వెల్లుల్ల శివారులోని ఎల్లమ్మ ఆలయాన్ని దేవాదాయ శాఖ పరిధిలోకి తీసుకుంటూ సంబంధిత ఉన్నతాధికారులు ఉత్తర్వులు జారీ చేసిన విషయం తెలిసిందే. ఈ మేరకు మంగళవారం ఆలయ ఈవోగా కాంతారెడ్డికి బాధ్యతలను అప్పగించేందుకు రాష్ట్ర దేవాదాయ, ధర్మాదాయ శాఖ ఉమ్మడి కరీంనగర్ జిల్లా సహాయ కమిషనర్ సుప్రియ వెల్లుల్ల ఎల్లమ్మ ఆలయం వద్దకు చేరుకున్నారు. అక్కడ తైబజార్ రుసుము ఎంత వసూలు చేస్తున్నారని చిరు వ్యాపారులను ఆమె అడిగి తెలుసుకున్నారు. విషయం తెలుసుకున్న వీడీసీ సభ్యులు, గ్రామస్తులు వచ్చి ఆలయాన్ని ఎండోమెంట్ పరిధిలోకి చేర్చవద్దని అభ్యంతరం తెలిపారు. తమ తాతముత్తాతల నుంచి ఆలయ నిర్వహణ తమ ఆధీనంలోనే కొనసాగుతోందని, ఈ ఆలయానికి తమ సొంత భూములిచ్చామని స్థానిక పూజారులు అధికారులకు తెలిపారు. ఈ సందర్భంగా సహాయ కమిషనర్ సుప్రియ మాట్లాడుతూ, ప్రతి మంగళవారం భక్తులు ఎల్లమ్మకు సమర్పిస్తున్న కానుకలు, డబ్బులు లెక్కకు వస్తలేవని ఫిర్యాదులు రావడంతోనే తమ అధికారులు విచారణ చేపట్టగా, అది వాస్తవమేనని తేలడంతోనే ఆలయాన్ని ఎండోమెంటు పరిధిలోకి తీసుకుంటున్నట్లు ఉన్నతాధికారులు ఉత్తర్వులు జారీ చేశారని స్పష్టం చేశారు. నేటి నుంచి ఆలయ బాధ్యతలను ఈవో కాంతారెడ్డి చూసుకుంటారని పేర్కొనడంతో గ్రామస్తులు, వీడీసీ సభ్యులు అభ్యంతరం వ్యక్తం చేయగా, ఉద్రిక్తత చోటుచేసుకుంది. చివరకు పోలీసుల బందోబస్తు మధ్య అధికారులు ఆలయ నిర్వహణ బాధ్యతలను తీసుకున్నారు.

విద్యార్థులు క్రమశిక్షణతో మెలగాలి

కోరుట్ల, డిసెంబర్ 10: విద్యార్థులు క్రమ శిక్షణతో మెలిగి ఉత్తమ ఫలితాలు సాధించాలని ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ గౌసూర్ రహ్మాన్ సూచించారు. పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మంగళవారం తల్లిదండ్రులు, అధ్యాపకులతో ప్రిన్సిపాల్ సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ, విద్యార్థులు క్రమం తప్పకుండా తరగతులకు హాజరుకావాలని సూచించారు. తల్లిదండ్రులు తమ పిల్లల నడవడికపై దృష్టి సారించాలన్నారు. ఇక్కడ ఎన్ఎస్ఎస్ పీవో గంగాప్రసాద్, అధ్యాపకులు ఇమ్రాన్‌ఖాన్, నటరాజన్, శ్రీనివాస్, సుబ్రహ్మణ్యం, రాజు, వంశీ, శిరీష్, జయదేవ్, సంజీవ్, సాయికృష్ణ, సంధ్య, స్వరూప, వసుధ, లక్ష్మణ్ తదితరులున్నారు.

అక్రమ తవ్వకాలపై ఫిర్యాదు

మెట్‌పల్లి, డిసెంబర్ 10: పట్టణంలోని మినీ స్టేడియం తూర్పున ఉన్న ముఖద్వారం ఎదుట గల పార్కింగ్ స్థలాన్ని ఆక్రమించి అక్రమంగా తవ్విన గుంతలపై ఆర్డీవో శ్రీనివాస్‌కు అథ్లెటిక్స్ అసోసియేషన్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఏలేటి ముత్తయ్యరెడ్డితో పాటు వాకర్స్, క్రికెట్, వాలీబాల్, సీనియర్ సిటీజన్స్ అసోసియేషన్ సభ్యులు ఫిర్యాదు చేశారు. గుర్తు తెలియని వ్యక్తులు సోమవారం రాత్రిపిల్లర్ల కోసం గుంతలు తవ్వారని, స్టేడియం స్థలాన్ని ఆక్రమించేందుకు ప్రయత్నిస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలని ఫిర్యాదులో కోరారు.

రెండిళ్లలో చోరీ

కోరుట్ల రూరల్, డిసెంబర్ 10: వెంకటాపూర్ గ్రామంలో రెండిళ్లలో సోమవారం రాత్రి చోరీ జరిగింది. బాధితుల కథనం ప్రకారం... గ్రామానికి చెందిన కొత్తపెల్లి రాజేశ్వరి సోమవారం ఇంటికి తాళం వేసి శుభకార్యానికి వేరే గ్రామానికి వెళ్లింది. మంగళవారం ఇంటికి వచ్చి చూసే సరికి బీరువాలో భద్రపరిచిన సుమారు మూడున్నర తులాల బంగారు ఆభరణాలను గుర్తు తెలియని వ్యక్తులు ఎత్తుకెళ్లారు. అలాగే, గ్రామానికి చెందిన సల్ల లక్ష్మీరాజం తన ఇంటిని వదిలి వేరే గ్రామంలో ఉంటున్నాడు. ప్రతి రెండు రోజులకొకసారి వస్తూ వెళ్తుంటాడు. మంగళవారం వచ్చే సరికి సుమారు ఇంటిలో ఉన్న సుమారు రెండున్నర తులాల బంగారం, 12 తులాల వెండి గుర్తు తెలియని వ్యక్తులు ఎత్తుకెళ్లినట్లు బాధితుడు తెలిపారు. బాధితుల ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి, దర్యాప్తు చేస్తున్నారు.

నేడు జిల్లా స్థాయి గణిత టాలెంట్ టెస్ట్

జగిత్యాల టౌన్, డిసెంబర్ 10: జిల్లా కేంద్రంలోని ఎల్‌జీ గార్డెన్‌లో ఈ నెల 11న ఉదయం 11 నుంచి 12.30 గంటల వరకు జిల్లా స్థాయి గణిత టాలెంట్ టెస్ట్ నిర్వహిస్తున్నట్లు టీఎంఎఫ్ జిల్లా అధ్యక్షుడు వడ్లకొండ శ్రీకాంత్, జనరల్ కార్యదర్శి బాస రాజగోపాల్ తెలిపారు. సుమారు 200 మంది విద్యార్థులు పరీక్షకు హాజరవుతారని పేర్కొన్నారు.

నవోదయ విద్యాలయం ఏర్పాటు చేయాలి

మల్లాపూర్, డిసెంబర్ 10: మల్లాపూర్ మండలంలో నవోదయ విద్యాలయం ఏర్పాటు కోసం మంగళవారం మండల అఖిల పక్ష నాయకులంతా కలిసి నవోదయ విద్యాలయ సాధన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అనంతరం మల్లాపూర్ మండలంలో నవోదయ విద్యాలయం ఏర్పాటుకు ప్రభుత్వం స్థలం కేటాయించడంతో పాటు విద్యాలయం ఏర్పాటు చేసేలా చర్యలు తీసుకోవాలని కోరుతూ తహసీల్దార్ వీర్‌సింగ్‌కు వినతిపత్రం అందజేశారు. ఇక్కడ నాయకులు బీట్ల నరేశ్, సందిరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, గోపిడి శ్రీనివాస్‌రెడ్డి, పూండ్ర శ్రీనివాస్‌రెడ్డి, తోట శ్రీనివాస్, మహ్మద్ రఫీ, బోయిని హనుమాండ్లు, ఎర్ర లక్ష్మి, ముద్దం శరత్‌గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

సీఎం కప్ క్రీడా పోటీలు ప్రారంభం

కోరుట్లరూరల్/రాయికల్/ఇబ్రహీంపట్నం/కథలాపూర్/సారంగాపూర్/మేడిపల్లి/గొల్లపల్లి/కొడిమ్యాల, డిసెంబర్ 10 : కోరుట్ల పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల, రాయికల్ పట్టణంలోని జడ్పీ బాలుర ఉన్నత, భూపతిపూర్‌లోని జడ్పీ ఉన్నత పాఠశాల, ఇబ్రహీంపట్నంలోని ప్రభుత్వ పాఠశాల, కథలాపూర్ జడ్పీ హైస్కూల్, బీర్‌పూర్ జడ్పీ ఉన్నత పాఠశాల, మేడిపల్లి, భీమారం మండలాల్లో, గొల్లపల్లి ప్రభుత్వ పాఠశాల, కొడిమ్యాల జడ్పీ ఉన్నత పాఠశాల మైదానంలో మంగళవారం మండల స్థాయి సీఎం కప్ పోటీలను ఎంఈవోలు, ఎంపీడీవోలు, ఇతర అధికారులు ప్రారంభించారు. ఈ కార్యక్రమాల్లో ఆయా మండలాల అధికారులు, పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

కోతకు గురైన సూరమ్మ ప్రాజెక్టు కట్ట

కథలాపూర్, డిసెంబర్ 10: కథలాపూర్ మండలం కలికోట గ్రామ శివారులోని సూరమ్మ ప్రాజెక్టు కట్ట కోతకు గురై నీరంతా వృథాగా పోతున్నదని గ్రామస్తులు మంగళవారం తెలిపారు. ప్రాజెక్టులో ఉన్న చేపలు అన్ని వెళ్లిపోయాయని మత్స్యకారులు ఆందోళన చెందుతున్నారు. ప్రస్తుతం సూరమ్మ ప్రాజెక్టు మత్తడి పనులను కాంట్రాక్టర్ చేపడుతున్నారు. ఇదే సమయంలో ప్రాజెక్టు కట్ట కోతకు గురికావడంతో పలు విమర్శలు వ్యక్తమవుతున్నాయి. సూరమ్మ ప్రాజెక్టు కట్ట తెగిపోవడంతో నీరంతా తాండ్ర్యాల చెరువు, బొమ్మెన వాగులో చేరుతున్నాయని ఆయా గ్రామాల రైతులు తెలిపారు. ప్రాజెక్టులో నీళ్లు లేకపోతే యాసంగిలో పంటల సాగు కష్టమని రైతులు వాపోతున్నారు. ప్రాజెక్టు కట్ట కోతకు గురైన విషయమై నీటిపారుదలశాఖ అధికారులు విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని ఆయకట్టు రైతులు, మత్స్యకారులు కోరుతున్నారు.

ప్రజలకు సత్వర వైద్య సేవలు

కొడిమ్యాల, డిసెంబర్ 10: ప్రజలకు సత్వరమే వైద్య సేవలు అందేలా చర్యలు తీసుకుంటున్నట్లు ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం తెలిపారు. పూడూర్ గ్రామంలో మండలానికి మంజూరైన 108 అంబులెన్స్‌ను మంగళవారం ఆయన ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పీహెచ్‌సీ వైద్యురాలు పరమేశ్వరి, సీహెచ్‌వో రాజశేఖర్, తహసీల్దార్ రమేశ్, ఎంపీడీవో స్వరూప, కాంగ్రెస్ మండలాధ్యక్షుడు చిలువేరి నారాయణగౌడ్, ఏఎంసీ వైస్ చైర్మన్ గడ్డం జీవన్‌రెడ్డి, నాయకులు మల్లేశం, ప్రభాకర్‌రెడ్డి, చంద్రమోహన్‌రెడ్డి, శంకర్, రాజేందర్, అజయ్‌రెడ్డి, మధు, నర్సయ్య, ఐలయ్య తదితరులున్నారు.

ముగిసిన రాష్ట్ర స్థాయి బేస్‌బాల్ పోటీలు

జగిత్యాల రూరల్, డిసెంబర్ 10: జిల్లాలో నిర్వహించిన నాల్గో తెలంగాణ సీనియర్ ఉమెన్ ఇంటర్ డిస్ట్రిక్ట్ బేస్‌బాల్ చాంపియన్ షిప్ పోటీలు మంగళవారం ముగిసాయి. ప్రథమ స్థానంలో హైదరాబాద్, ద్వితీయ స్థానంలో రంగారెడ్డి, తృతీయ స్థానంలో నిజామాబాద్ జట్లు నిలిచాయి. విజేతలకు బేస్‌బాల్ అసోసియేషన్ ఆఫ్ తెలంగాణ జనరల్ సెక్రటరీ శ్వేత, ట్రెజరర్ డీఆర్ కృష్ణ బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో బేస్‌బాస్ అసోసియేషన్ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు అమర్నాత్ రెడ్డి, సుధాకర్, వెంకటేశ్, గౌతమ్, మనోహర్, శ్రీరామ్, విజ్ఞాన్, సామంత్, సందీప్, అరుణ్, ప్రశాంత్, శశి, నరేశ్ తదితరులు పాల్గొన్నారు.

పాఠశాలను సందర్శించిన డీఈవో

కథలాపూర్, డిసెంబర్ 10: కథలాపూర్ జడ్పీ హైస్కూల్‌ను డీఈవో రాము మంగళవారం సందర్శించారు. పదో తరగతి పరీక్ష కేంద్రం ఏర్పాటు కోసం వసతులు, తరగతి గదులను పరిశీలించారు. మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు. విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందిస్తున్నారా అని నిర్వాహకులను, ఉపాధ్యాయులను అడిగి తెలుసుకున్నారు. ఆయన వెంట సెక్టోరియల్ అధికారి సత్యనారాయణ, ఎంఈవో శ్రీనివాస్, ఇన్‌చార్జి హెచ్ఎం దరందీప్, ఉపాధ్యాయులు పులికాంత శశిధర్, ఏడుకొండలు, అశోక్ తదితరులున్నారు.

విద్యార్థులకు వైద్య పరీక్షలు

ధర్మపురి రూరల్, డిసెంబర్ 10: ధర్మపురి మండలం రాజారం జడ్పీ ఉన్నత పాఠశాలలో మంగళవారం ఐఎంఏ జగిత్యాల శాఖ ఆధ్వర్యంలో 203 మంది విద్యార్థులకు అనీమియా పరీక్షలు నిర్వహించారు. 52 మందికి రక్తహీనత ఉన్నట్లు గుర్తించి, ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఈ శిబిరంలో ఐఎంఏ జిల్లా అధ్యక్షుడు గూడూరు హేమంత్, ప్రధాన కార్యదర్శి ఆకుతోట శ్రీనివాస్‌రెడ్డి, కోశాధికారి సుధీర్ కుమార్, వైద్యులు పాల్గొన్నారు.

నేడు జాబ్ మేళా

పెగడపల్లి, డిసెంబర్ 10: జిల్లా కేంద్రంలోని పోలీస్ ప్రధాన కార్యాలయంలో బుధవారం జిల్లా పోలీస్‌శాఖ ఆధ్వర్యంలో జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు ఎస్ఐ రవికిరణ్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. బ్యాంకింగ్, ఫార్మసీ, ఐటీ, నాన్ ఐటీ, సెక్యూరిటీ, తదితర కంపెనీల్లో ఉద్యోగాల భర్తీకి ఇంటర్వ్యూలు నిర్వహిస్తారని పేర్కొన్నారు. జాబ్‌మేళాను యువత సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

నూతన కార్యవర్గం

మల్యాల, డిసెంబర్ 10: మండలంలోని ప్రైవేట్ విద్యాసంస్థల యాజమాన్యాల సంఘం నూతన కార్యవర్గాన్ని మంగళవారం ఎన్నుకున్నారు. సంఘం గౌరవ సలహాదారుగా ప్రతాప కిషన్‌రావు, గౌరవాధ్యక్షులుగా దయానంద్, సాయిరాం, అధ్యక్షుడిగా ఎనుగందుల గంగాధర్, ఉపాధ్యక్షుడిగా సత్యనారాయణ, ప్రధాన కార్యదర్శిగా కేకే విజయన్, కోశాధికారిగా బొడ్ల అనిల్‌కుమార్, కార్యవర్గ సభ్యులుగా పోకల నరేశ్, పొన్నం మహేశ్, ముదాం తిరుపతి ఎన్నికయ్యారు. నూతన కార్యవర్గ సభ్యులకు సంఘ సభ్యులు అభినందనలు తెలిపారు.

యువకుడిపై ఫోక్సో కేసు

కోరుట్ల, డిసెంబర్ 10: పట్టణానికి చెందిన ఓ బాలికపై లైంగిక దాడి చేసిన రవి అనే యువకుడిపై మంగళవారం పోలీసులు ఫోక్సో కేసు నమోదు చేశారు. సీఐ సురేశ్ బాబు తెలిపిన వివరాల ప్రకారం.. పట్టణానికి చెందిన రవి స్థానిక ఓ బాలికకు మాయ మాటలు చెప్పి లొంగదీసుకుని పలుమార్లు లైంగిక దాడికి పాల్పడ్డాడు. బాధితురాలి తల్లి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి, దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

డీఈవోకు సత్కారం

జగిత్యాల/జగిత్యాల టౌన్, డిసెంబర్ 10: పట్టణంలో డీఈవో రామును జిల్లా అవార్డీ టీచర్స్ అసోసియేషన్ (ఆటా) ప్రతినిధులు మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా డీఈవో రాము మాట్లాడుతూ, రాష్ట్ర స్థాయి ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీతలను అభినందించారు. ఈ కార్యక్రమంలో పీఆర్టీయూ జిల్లా అధ్యక్షుడు బోయినపల్లి ఆనందరావు, ప్రధాన కార్యదర్శి అమర్‌నాథ్ రెడ్డి, ఆటా జిల్లా ప్రధాన కార్యదర్శి జూపాక సుదర్శన్, ఆటా ప్రతినిధులు నర్సింగరావు, నారాయణ, అభయ్ రాజ్ పాల్గొన్నారు.

తెలంగాణ తల్లి రూపాన్ని మార్చడం సరికాదు

రాయికల్, డిసెంబర్ 10: కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణ తల్లి రూపాన్ని మార్చడం సరికాదని జడ్పీ మాజీ చైర్‌పర్సన్ దావ వసంత పేర్కొన్నారు. రాయికల్ పట్టణంలోని తెలంగాణ తల్లి విగ్రహానికి ఆమె బీఆర్ఎస్ శ్రేణులతో కలిసి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా దావ వసంత మాట్లాడుతూ, తెలంగాణకు మాత్రమే ప్రత్యేకమైన బతుకమ్మ పండుగను తెలంగాణ తల్లి చేతిలో నుంచి మాయం చేసి, కాంగ్రెస్ పార్టీ గుర్తు పెట్టడం అన్యాయమన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు బర్కం మల్లేశ్, ఎలిగేటి అనిల్, మారంపెల్లి రాణి, స్పందన, సాగర్ రావు, కౌన్సిలర్లు తురగ శ్రీధర్ రెడ్డి, మహేశ్, సాయి కుమార్, చాంద్ పాషా, సురేందర్ నాయక్, కొల్లూరి వేణు, మోర వెంకటేశ్, గంగారాం, నాగరాజు, నీరటి శ్రీను, రమాపతిరావు, సంతోష్ రావు, బాబా, రాంచంద్రం, సోహైల్, కొంపెల్లి రాజమౌళి, రాజేందర్ గౌడ్, గంగారెడ్డి, బబ్లు, శ్రీనివాస్, లక్ష్మి, ముజాహిద్, వెంకటేశ్ నాయక్, సోమన్న, కుమార్, చంద్రగౌడ్, సూర్య పాల్గొన్నారు.

వైభవంగా వేంకటేశ్వర స్వామి కల్యాణం

జగిత్యాల రూరల్, డిసెంబర్ 10: జగిత్యాల రూరల్ మండలం లక్ష్మ